

ఎస్పీఆర్ హిల్స్ ఇందిరానగర్ ఫేజ్-2లోని శ్రీకృష్ణ మందిరం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



రాధాకృష్ణ విగ్రహాలకు అభిషేకం చేస్తున్న హరే కృష్ణ మూవ్‌మెంట్ నిర్వాహకులు



అన్నదానంలో పాల్గొన్న కార్పొరేటర్ విజయారెడ్డి



అమీర్‌పేటలో రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు



కేటీఆర్‌కు వినతిపత్రం ఇస్తున్న బోరబండ మసీదుల కమిటీ ప్రతినిధులు

వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

బోరబండ/మాదాపూర్/అమీర్‌పేట/ఎర్రగడ్డ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఎస్పీఆర్ హిల్స్ ఇందిరానగర్ ఫేజ్-2లో శనివారం వైభవంగా జరిగాయి. దశాబ్దం క్రితం కట్టిన శ్రీ కృష్ణ మందిరం పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్నందున గర్భగుడి బయట రాధాకృష్ణుల చిత్రపటం ఉంచి భక్తులు పూజలు చేశారు. ఆలయ నిర్మాణం త్వరలో పూర్తవుతుందని ఆలయ ధర్మకర్త వి.యాదయ్య, నిర్మాణ దాతలు పల్లె గురుమూర్తి యాదవ్, ఈ.మల్లేష్ యాదవ్, వి.మల్లేష్ తెలిపారు. కళాకారుడు బండారి కృష్ణాచారి తదితరులు పాల్గొన్నారు.



కళాకారుల సాంస్కృతిక ప్రదర్శన



శ్రీకృష్ణ దర్శనానికి పోటెత్తిన భక్తులు

కూచిపూడి నృత్య ప్రదర్శన

మాదాపూర్ శిల్పారామంలో అభినయ వాణి నృత్య నికేతన్ బాల త్రిపురసుందరి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. భారత దేశ హితాయ, గొల్లపల్లెలో, నారాయణతే, పరమపురుషుడు, వెంకటరమణనే, ముద్దుగారే యశోద, తరంగం, నెమలి నృత్యం, గౌరిని, నవపరిణీతయు అంశాలను కళాకారులు సౌమ్య, వెంకట్ దీక్షితులు, శ్రీయ, కోమల్, అనురిత, ఐశ్వర్య, నేత్ర, సాయినిత్య, హారిక, యజ్ఞ, ఉదయ్, సప్తగిరి అలేఖ్య, చైత్రహాసిని, సాయిచరణ్ ప్రదర్శించి మెప్పించారు.

స్వర్ణ దేవాలయంలో..

బంజారాహిల్స్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.12 స్వయంభు లక్ష్మీనర్సింహస్వామి(స్వర్ణ) ఆలయంలో హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. షోడపచార సేవ, శృంగార హారతి, లడ్డుగోపాల్ ఉంజాల్ సేవ, శ్రీకృష్ణనరసింహ హోమం, 108 కళశాలతో అభిషేకం వంటి పూజలు నిర్వహించారు. 56 రకాల ప్రసాదాలతో చప్పన్ బోగ్ నిర్వహించారు. ఉదయం నుంచి శ్రీకృష్ణుడిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. కార్యక్రమంలో మూవ్‌మెంట్ అధ్యక్షుడు సత్యచంద్రగౌర దాస తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో..

ఖైరతాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ యాదవ సంఘం ఆధ్వర్యంలో మహాకాళి ఆలయంలో మొదట గోపూజతో ప్రారంభమైన ఉత్సవాలు శ్రీకృష్ణుడి పూజ, డోలారోహణం, సంగీత కార్యక్రమాలతో ముగిశాయి. యాదవ పెద్దలు పూజలు నిర్వహించారు. ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, కార్పొరేటర్ విజయారెడ్డి, మాజీ కార్పొరేటర్ కృష్ణ యాదవ్, మహేశ్ యాదవ్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు కుమార్ యాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు పాండు యాదవ్, ప్రధాన కార్యదర్శులు గంగాధర్ యాదవ్, రాజు యాదవ్, వెంకటేష్ యాదవ్, యాదయ్య యాదవ్, మారయ్య యాదవ్, కృష్ణ యాదవ్, అంజనేయులు యాదవ్, భవాని కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.



ఖైరతాబాద్ యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్, యాదవ పెద్దలు



ఎర్రగడ్డలోని బ్రిగేడ్ సిటాడెల్ అపార్ట్‌మెంట్‌లో..



జవహర్‌నగర్ సాయిబాబా పూజాధికాల్లో పాల్గొన్న ఆలయ ట్రస్టు సభ్యులు గోలి మల్లారెడ్డి, జ్ఞానేశ్వర్, రజని, కిషోర్ తదితరులు



రాధాకృష్ణుల వేషధారణలో హోలీక్రాస్ హైస్కూల్ విద్యార్థులు

కబరస్థాన్‌కు స్థలం కేటాయించేలా చూడండి

బోరబండ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): బోరబండ ప్రాంతంలోని ముస్లింలకు కబరస్థాన్ కోసం స్థలం కేటాయించేలా చూడాలని కోరుతూ మసీదుల కమిటీ ప్రతినిధులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు వినతిపత్రం ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో శనివారం వారు కేటీఆర్‌ను కలిశారు. తమ వినతి పట్ల కేటీఆర్ సానుకూలంగా స్పందించినట్లు మసీదు కమిటీల ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర హోం శాఖ మాజీ మంత్రి మహమూద్ అలీ, మసీదు కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో అంజన్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ కంచుకోటగా జూబ్లీహిల్స్

ఎర్రగడ్డ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా మారుస్తామని మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఎర్రగడ్డ డివిజన్‌లోని హేమావతి నగర్‌లో కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి దూడల రవిగౌడ్ ఆధ్వర్యంలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పట్టంకట్టినా అభివృద్ధి జరగలేదన్నారు. రవిగౌడ్ మాట్లాడుతూ బీసీ వర్గానికి చెందిన అంజన్ కుమార్ యాదవ్‌కు అధిష్ఠానం టికెట్ కేటాయిస్తే తాము తప్పకుండా గెలిపించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా మైనార్టీ విభాగం చైర్మన్ మహ్మద్ మోసిన్ ఖురేషి, జూబ్లీహిల్స్ మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు యాకమ్మ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ షఫీక్, ఉపాధ్యక్షులు రఘునాయక్, ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, నాయకులు కుమార్, సిద్ధిఖీ, కాజా పాషా, కుమారి, ఆకాష్, గణేశ్, నరేష్, అజయ్ కుమార్ పాల్గొన్నారు.

మహనీయుల చరిత్ర భావితరాలకు స్ఫూర్తి

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

బంజారాహిల్స్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మహనీయుల చరిత్ర భావితరాలకు స్ఫూర్తి దాయకమని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.3లోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఆయన ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఉపాధ్యక్షుడు శంకర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్యతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన కూడళ్ల వద్ద విగ్రహాలు ఏర్పాటు చేయడం వల్ల భావితరాలకు మహనీయుల గురించి తెలుస్తుందన్నారు. ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా, సామాన్యులకు ఇబ్బంది కలగకుండా విగ్రహాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ చెరుకు రాంచందర్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బరిగెల వెంకట్‌స్వామి, అనిల్, ఆల్ ఇండియా పాన్ అసోసియేషన్ అధ్యక్షుడు సలావుద్దీన్, నాయకులు లింగం, ప్రవీణ్ కుమార్, వెంకటేష్, ఈశ్వర్, దోరపల్లి నరేష్, పాలడుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఆవిష్కరిస్తున్న బక్కి వెంకటయ్య, శంకర్, చెన్నయ్య తదితరులు



బహిరంగ లేఖను విడుదల చేస్తున్న రవీంద్ర నాయక్, డాక్టర్ జగన్ నాయక్ విశ్లావత్ తదితరులు

బంజారాల చరిత్ర కనుమరుగు

పంజాగుట్ట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): బంజారాలను బ్రిటీష్ వారు దుర్మార్గంగా క్రిమినల్ ట్రైబ్స్‌గా ముద్ర వేసి తమ చరిత్రను కనుమరుగు చేశారని మాజీ మంత్రి రవీంద్ర నాయక్ ఆరోపించారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తమ డిమాండ్లపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి రాసిన బహిరంగ లేఖను అఖిల భారత బంజారా మహాసేవా సంఘ్ కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ జగన్ నాయక్ విశ్లావత్ తదితరులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 18న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరగాల్సిన 'ఆవో బంజారా - చలో ఢిల్లీ', 'మారో నంగారా-జాగో బంజారా' కార్యక్రమాన్ని అనివార్య కారణాల వల్ల వచ్చే నెలకు వాయిదా వేశామని తెలిపారు. అదే కార్యక్రమాన్ని ఈనెల 17న సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో సంఘ్ నాయకులు రాంచందర్ నాయక్, పూలీసింగ్ పాల్గొన్నారు.



తెలంగాణ ఫైటర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన ఎంపికల్లో పాల్గొన్న ఫైటర్స్

సినిమా ఫైటర్స్ ఎంపిక

బంజారాహిల్స్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): సినిమాల్లో ఫైటర్స్ విభాగంలో ఆసక్తి గల యువకులకు తెలంగాణ సినిమా అండ్ మీడియా స్టంట్ డైరెక్టర్స్, స్టంట్ ఆర్టిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఎంపికలు నిర్వహించారు. బంజారాహిల్స్ రోడ్ నెం. 2లోని యూనియన్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ ఎంపికలకు కరీంనగర్, హైదరాబాద్, నిజామాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాల నుంచి 200 మంది వరకు యువకులు హాజరైనట్లు అసోసియేషన్ ప్రెసిడెంట్ పెరుమాల రాము తెలిపారు. వీరికి సినిమాల్లో ఫైటర్స్‌గా నిలదొక్కుకునేందుకు కార్డులు ఇవ్వడంతోపాటు ఫెడరేషన్ కార్యాలయానికి కూడా విన్నవిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ జల్లెల సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు విక్కి, ఫైట్ మాస్టర్లు సి.శ్రీనివాసరావు, నరేష్, బద్రి, మాస్టర్ అల్తాఫ్, పవన్, అక్బర్, గోపాల్ పాల్గొన్నారు.

మట్టి వినాయకులను ప్రతిష్ఠించాలి

పంజాగుట్ట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతీ మండపంలో మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ పిలుపునిచ్చారు. జై గణేశ్ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమితి చైర్మన్ కేఎస్ ఆనందరావు, జాతీయ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధ్యక్షుడు జైన్ కుమార్, ఉపాధ్యక్షుడు మహేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీదేవితో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణహితంగా జరుపుకునే పండుగలతోనే మేలు జరుగుతుందన్నారు. సమావేశంలో సమితి ప్రతినిధులు శ్రీకాంత్, సునీత, జంగయ్య, రవికాంత్, భువనేశ్వరి, విజయరంగారావు, తదితరులు పాల్గొన్నారు.



జై గణేశ్ భక్తి సమితి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ దయానంద్, జైన్ కుమార్, కేఎస్ ఆనంద్‌రావు

ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కాదంబరి కిరణ్ కుమార్, వైద్యులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ నిర్ధారణ ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ నెలాఖరు వరకు నిర్వహించే శిబిరంలో మమ్మోగ్రఫీ (రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్), పాప్‌స్మియర్ (సర్వికల్ క్యాన్సర్ పరీక్ష), పీయూఎస్ (పురుషులకు ప్రోస్టేట్ క్యాన్సర్ పరీక్ష)ను ఉచితంగా నిర్వహిస్తారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఈ శిబిరం ప్రతీ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. మరిన్ని వివరాల కోసం 040 6833 4455లో సంప్రదించాలని వారు తెలిపారు. కార్యక్రమంలో మనం సైతం కాదంబరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, నటుడు కాదంబరి కిరణ్ కుమార్, మెడికవర్ ఆస్పత్రి ఇండియా చీఫ్ ఆఫ్ బిజినెస్ ఆపరేషన్స్ మహేష్ డెగ్లూర్కర్, క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ సువన్కర్, డాక్టర్ అజయ్ వరుణ్‌రెడ్డి, డాక్టర్ ప్రశాంత్‌రెడ్డి, డాక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం

బేగంపేట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయమని బీజేపీ యువనేత మర్రి పురురవారెడ్డి అన్నారు. శనివారం బేగంపేటలోని పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్యనారాయణ, బాబురావు, సత్యనారాయణ, కిరీటి, వికాస్ పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలను విజయవంతం చేయాలి : ఏసీపీ



సమావేశంలో సైఫాబాద్ ఏసీపీ సంజయ్‌కుమార్

ఖైరతాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): భేషజాలకు పోకుండా ఖైరతాబాద్ గణపతి ఉత్సవాలను రెండు కమిటీల ప్రతినిధులు సమన్వయంతో విజయవంతం చేయాలని సైఫాబాద్ ఏసీపీ సంజయ్‌కుమార్ ఇరువర్గాలకు సూచించారు. శనివారం ఏసీపీ కార్యాలయంలో ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ, ఖైరతాబాద్ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీల ముఖ్యనాయకులతో ఏసీపీ సమావేశం నిర్వహించారు. ఇరువర్గాల వాదనలు విన్న ఆయన ఇతర విషయాలు ఉత్సవాల అనంతరం చూద్దామని, ఉత్సవాలు సమీపించినందున అందరూ వాటి విజయవంతానికి చొరవ చూపాలని కోరారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ నియమించిన అడ్‌హక్ కమిటీ ఆధ్వర్యంలోనే ఈసారి ఉత్సవాలను నిర్వహించాలని, వ్యక్తిగత కక్షలు లేకుండా అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. సమావేశంలో ఖైరతాబాద్, సైఫాబాద్ ఇన్‌స్పెక్టర్లు వెంకటరెడ్డి, రాఘవేందర్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం అభివృద్ధికి చేయూత



మున్నూరుకాపుల ఆత్మీయ సమావేశంలో వజ్రనాథ్

యూసుఫ్‌గూడ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చేయూతనందించారని బీఆర్ఎస్ నాయకుడు మాగంటి వజ్రనాథ్ అన్నారు. శ్రీకృష్ణ నగర్ మున్నూరుకాపు సంఘం కార్యాలయంలో శనివారం ఆత్మీయ సమావేశం జరిగింది. వజ్రనాథ్ మాట్లాడుతూ మాగంటి గోపీనాథ్ భౌతికంగా ప్రజలతో లేకపోయినా ఆయన చేసిన అభివృద్ధి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిందని అన్నారు. సమావేశంలో సంఘం అధ్యక్షుడు బుడుగు రవీందర్, చైర్మన్ మామిడాల రాజు, మాజీ చైర్మన్ కోలా శివకుమార్, పేరుక రవి, బసవరాజు, సతీష్, రాములు, ప్రభాకర్, అశోక్ పాల్గొన్నారు.

కలినరీ ఒలంపియాడ్‌లో బంగారు పతకమే లక్ష్యం

పంజాగుట్ట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కలినరీ ఒలంపియాడ్‌లో బంగారు పతకం సాధించడమే సౌత్ ఇండియా చెఫ్స్ అసోసియేషన్(సికా) ప్రధాన లక్ష్యం అని సికా ప్రధాన కార్యదర్శి, చెఫ్ సీతారం ప్రసాద్, హైదరాబాద్ చాప్టర్ ఉపాధ్యక్షుడు సుధాకర్ ఎస్.రావు అన్నారు. హైదరాబాద్‌కు కలినరీలో ప్రపంచ స్థాయి గుర్తింపు ఉందని, అందుకు తగ్గట్టుగానే నేటి యువ తరాన్ని తయారు చేయాలన్నదే తమ ప్రధాన ఉద్దేశ్యమని వారు పేర్కొన్నారు. సోమాజిగూడలోని ఓ హోటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో ఈనెల 19 నుంచి 21 వరకు చెన్నైలోని చెన్నై ట్రేడ్ సెంటర్‌లో నిర్వహించనున్న సికా 7వ ఎడిషన్ కలినరీ ఒలంపియాడ్, ప్రదర్శన-2025 బ్రోచర్‌ను ప్రముఖ చెఫ్‌లు సంజయ్ కుమార్, విక్రమ్ సిన్హా, యాదగిరి, కర్ణాటక చాప్టర్ కార్యదర్శి కాశీవిశ్వనాథన్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ వర్క్‌షాప్‌లో దాదాపు 200 మంది విద్యార్థులు, వివిధ హోటల్స్ లో పనిచేస్తున్న చెఫ్‌లు పాల్గొన్నారు.





సదస్సులో మాట్లాడుతున్న మహంకాళి ఏసీపీ సైదయ్య

మాదకద్రవ్యాల వినియోగం హానికరం

● మహంకాళి ఏసీపీ సైదయ్య

రాంగోపాల్‌పేట్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మాదక ద్రవ్యాల వినియోగం హానికరమని మహంకాళి ఏసీపీ సైదయ్య అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంపై దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శనివారం రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని పాన్ బజార్‌లోని గల బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో మహంకాళి ఇన్‌స్పెక్టర్ పరశురామ్‌తో కలిసి మాదక ద్రవ్యాలు, వాటి వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ సైదయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల అనారోగ్యానికి గురికావడంతోపాటు సమాజాన్ని నాశనం చేసిన వారవుతారని, అంతే కాక వాటి వల్ల నేరాల బారిన కూడా పడతారని అందువల్ల యువత మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం వారితో మాదక ద్రవ్యాలను తీసుకోమని ప్రతిజ్ఞ చేయించారు. సదస్సులో ఎస్‌ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తున్న ఏసీపీ సుబ్బయ్య, సీఐ వెంకటేశం

మారేడుపల్లిలో

మాదక ద్రవ్య దుర్వినియోగం హానికరమని సూచించారు. యువత డ్రగ్స్ తీసుకోవడం ద్వారా జరిగే దుష్ప్రభావాలపై శనివారం జూబ్లీబస్‌స్టేషన్, మహీంద్రహిల్స్‌లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మారేడుపల్లి ఇన్‌స్పెక్టర్ ఎన్.వెంకటేశం, తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.సునీత, జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ జయ కుమారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కారుపై విరిగి పడిన చెట్టు కొమ్మ

కారుపై పడిన చెట్టు కొమ్మలు.. తప్పిన ప్రమాదం

● ట్రాఫిక్ క్రమబద్దీకరణకు సహకరించిన యువకులు

బోయినపల్లి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని రామన్నకుంట చెరువు పుల్లారెడ్డి భవనం సమీపంలో శనివారం పెను ప్రమాదం తప్పింది. బాపూజీనగర్ నుంచి మేడ్చల్ వైపునకు వెళుతున్న కారుపై అకస్మాత్తుగా పెద్ద చెట్టు కొమ్మ విరిగిపడింది. ఈ ప్రమాదంలో కారు కొద్దిగా ధ్వంసమవగా, కారులో ఉన్న రాజకుమారికి స్వల్ప గాయాలయ్యాయి. దీనివల్ల పెద్దఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హస్మత్‌పేటకు చెందిన వాహెద్, జహీర్‌లు ప్రమాద విషయాన్ని గమనించి స్థానిక ట్రాఫిక్ పోలీసులకు, మున్సిపల్, కంటోన్మెంట్ అధికారులకు సమాచారం అందించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు అధికారులకు సహకరించారు. ఈ క్రమంలో సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్ సమస్య తలెత్తింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు తంటాలు పడ్డారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

అడ్డగుట్ట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్‌లో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన గోపాలపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మాధవి తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ మథర్ తెరిస్సా విగ్రహం మెట్రో పిల్లర్ సి-1178 వద్ద శుక్రవారం రాత్రి గుర్తుతెలియని 55 ఏళ్ల వ్యక్తి చనిపోయి ఉండగా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పురురవారెడ్డి

వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం

బేగంపేట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయమని బీజేపీ యువనేత మర్రి పురురవారెడ్డి అన్నారు. శనివారం బేగంపేటలోని పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్యనారాయణ, బాబురావు, గుంటి సత్యనారాయణ, కిరీటి, వికాస్ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న తలసాని శ్రీనివాస్ యాదవ్



గోపూజలో పాల్గొన్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తదితరులు



బోయినపల్లిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వరరెడ్డి తదితరులు.
- బోయినపల్లి, ఆంధ్రజ్యోతి

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



ప్రసాదం తీసుకుంటున్న భక్తులు



అన్నదానం చేస్తున్న పాండుయాదవ్, యాదవ సంఘం ప్రతినిధులు ఆలూరి వెంకటేశ్ యాదవ్ తదితరులు

సికింద్రాబాద్/బోయినపల్లి/బౌద్ధనగర్/రెజిమెంటల్‌బజార్, రాంగోపాల్‌పేట, అడ్డగుట్ట, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): దుష్టశిక్షణ, శిష్ట రక్షణకు శ్రీకృష్ణుడు అవతరించిన శుభప్రదమైన రోజు శ్రీకృష్ణాష్టమి అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పేర్కొన్నారు. జన్మాష్టమిని పురస్కరించుకుని శనివారం కంటోన్మెంట్ ఒకటో వార్డు న్యూబోయినపల్లి యాదవ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతాజీనగర్ యాదవ సామాజిక భవనంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీతలో శ్రీకృష్ణుడు బోధించినట్లుగా ప్రశాంతమైన మనస్సుతో ధైర్యంతో కష్టాలు ఎదుర్కోవాలని అన్నారు.
ఈ పూజా కార్యక్రమంలో తుమ్మల మల్లేష్‌యాదవ్, ఆలూరి వెంకటేష్‌యాదవ్, ముకేశ్‌యాదవ్, మహేందర్‌యాదవ్, అరుణ్‌యాదవ్, శశిరాజ్‌యాదవ్, దయానంద్‌యాదవ్, సిహెచ్.వేంకటేశ్‌యాదవ్, తదితరులు కుటుంబ సమేతంగా హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యుడు, బీఆర్ఎస్ నేత కడకంచి పాండుయాదవ్ తదితరులు పాల్గొని అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యాదవ సమాజం ప్రతినిధులతో పాటు పలువురు పాల్గొన్నారు. సీతాఫల్‌మండి మేడిబావి జ్యోతిమోడల్ స్కూలు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికలు వేషధారణలు ధరించారు. ఆలయంలో ఉట్టిలను కొట్టారు. డైరెక్టర్లు శివకుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీగణపతి హోమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న యాదవసంఘం ప్రతినిధులు బచ్చన్‌రాజు దంపతులు, అరుణ్‌యాదవ్ దంపతులు

రెజిమెంటల్‌బజార్‌లో

సికింద్రాబాద్ ఇస్కాన్ ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. శనివారం ఉదయం నుండే భక్తులు దర్శనం కోసం బారులు తీరారు. పూలు, పండ్లతో ఆలయం లోపల అలంకరణ అకట్టుకుంది. దర్శనం అనంతరం ప్రసాదాలు అందజేశారు. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్ కొంతం దీపిక దర్శించుకొని పూజలు చేశారు. భక్తులను ఆలయం ప్రధాన ద్వారం నుంచి అనుమతించకపోవడంతో కొంత ఇబ్బందులు పడ్డారు. ఆలయం లోపల పుస్తకాలు, ప్రసాద కౌంటర్లు ఏర్పాటు చేసి విక్రయించడంతో స్థలం ఇరుకుగా మారి భక్తులు ఇబ్బంది పడ్డారు. సుమారు లక్ష మంది భక్తులు దర్శనం చేసుకున్నారని ఆలయ కమిటీ తెలిపింది. ఇస్కాన్ అధ్యక్షులు డాక్టర్ సహదేవ్ దాస్, మేనేజర్ శ్రీనివాస్, నీలిమాధవ్ ప్రభు ఏర్పాట్లను పరిశీలించారు. ఇస్కాన్ ప్రధాన ద్వారం వద్ద రోడ్డు ఇరుకుగా ఉండటంతో రైల్‌నిలయం, రైల్వే స్టేషన్ వైపుతో పాటు బేగంపేట, మారేడ్‌పల్లి, క్లాక్‌టవర్ వైపు నుంచి వచ్చే వాహనదారులు ట్రాఫిక్‌లో ఇరుకున్నారు. ట్రాఫిక్ సాఫీగా వెళ్లడానికి గోపాలపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్,ఎస్సైలు సతీష్, శ్రీధర్‌లతో పాటు సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది.

రాంగోపాల్‌పేట్‌లో

శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని పాన్ బజార్‌లో గల శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానంలో ఘనంగా జరిగాయి.

మహేంద్రాహిల్స్ జగన్నాథ ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

అడ్డగుట్ట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ మహేంద్రాహిల్స్‌లోని జగన్నాథ(గౌశాల) ఆలయంలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయంలో సంకీర్తనలు, భజన, అభిషేక్ ప్రవచన్ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. అనంతరం అన్న ప్రసాదాన్ని భక్తులకు అందించారు.



వేణుగోపాలస్వామి మూలమూర్తి



వెస్ట్ మారేడుపల్లిలో కంటోన్మెంట్ యాదవ సంఘం అధ్యక్షులు సి.సంతోష్ యాదవ్ అధ్వర్యంలో జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, బోయినపల్లి మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.
(మారేడుపల్లి - ఆంధ్రజ్యోతి)



ఇస్కాన్ ఆలయం ప్రధాన ద్వారం వద్ద భక్తుల రద్దీ



క్యూలైన్‌లో భక్తులు

దేశ ప్రగతిలో విద్యార్థులది కీలకపాత్ర



రైల్వే ఆస్పత్రిలో ప్లేట్లు అందజేస్తున్న వందనా శ్రీవాత్సవ

చిలకలగూడ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యార్థులు అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకుంటూ రాణించాలని దక్షిణ మధ్య రైల్వే, మహిళ సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు వందనా శ్రీవాస్తవ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా చిలకలగూడ, విద్యావిహార్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన వందన మాట్లాడుతూ దేశ ప్రగతి, అభివృద్ధి విద్యార్థుల చేతిలో ఉందని విద్యార్థులు క్రమశిక్షణతో, అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకుంటూ ముందుకు సాగాలని హితవు పలికారు. అనంతరం లాలాగూడ, కేంద్రీయ రైల్వే ఆస్పత్రిని కార్యనిర్వాహక సభ్యులతో కలిసి పర్యటించి ప్రసూతి విభాగంలో నవజాత శిశువుల తల్లులకు బెబీ బెడ్డింగ్, హియాలయ గిఫ్ట్ కిట్‌లను అందజేశారు.ఆస్పత్రిలో రోగులకు 150 స్టీల్ ప్లేట్లను విరాళంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ నిర్మలా రాజారాం, డాక్టర్లు శివ నాగప్రసాద్, షణ్ముక ప్రియ, వందన, కృష్ణవేడి, జ్యోత్న తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు

బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్ రెడ్డి శనివారం బొల్లారంలోని తోటముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. దేవాలయం ప్రధాన అర్చకుడు చిక్కాల మహేష్ కుమార్ వారికి తీర్థప్రసాదాలు అందించారు. అమ్మవారి ఆశీస్సులు అందించారు.
- తిరుమలగిరి, ఆంధ్రజ్యోతి



శ్రీకృష్ణాష్టమి వేడుకలకు హాజరైన జైపాల్ యాదవ్, యాదవ నాయకులు

యుద్ధ నీతిని నేర్పిన శ్రీకృష్ణుడు

● మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): యుద్ధ నీతిని నేర్పిన గొప్ప ఆదర్శప్రాయుడు శ్రీకృష్ణుడు అని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో యాదవ విద్యార్థి నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జైపాల్ యాద వ్, తెలంగాణ హైకోర్టు న్యాయవాది చలాకాని వెంకట్ యాదవ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూది మెట్ల బాలరాజు యాదవ్ హాజరై మాట్లాడారు. విద్యార్థులందరూ భగవద్గీతను చదవి, ఆచరించాలని సూచించారు. ముందుగా కృష్ణుడు విగ్రహానికి పూజలు చేసి, అనంతరం విద్యార్థి నాయకులు ఉట్లు కొట్టారు. కార్యక్రమం లో తూము నవీన్ యాదవ్, వీరబోయిన లింగయ్య యాదవ్, కడారి రమేష్ యాదవ్, నూక మధు యాదవ్, సురేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సారథ్యంలో ముషీరాబాద్ అభివృద్ధి

● బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివముదిరాజ్

ముషీరాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే ముఠా గోపాల్ సారథ్యంలో ముషీరాబాద్ సమగ్రంగా అభివృద్ధి చెందుతోందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డి. శివముదిరాజ్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని ముషీరాబాద్ చౌరస్తాలో రేయిన్ కోట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివముదిరాజ్ మాట్లాడుతూ... ప్రజాసమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే గోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు టి.సోమన్, డివిజన్ నాయకులు బిక్షపతి యాదవ్, శ్రీనివాస్, జావిద్‌ఖాన్, సదా, వెంకటేశ్వర్‌రావు, మోహిన్, మురళీధర్ పాల్గొన్నారు.

● అఖిల్‌షా దర్గాలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వైశ్రీనివాస్ రావు, మైనార్టీ కమిటీ నాయకులు కదీర్, మహ్మద్‌అలీ, జావిద్‌ఖాన్ ముఠా గోపాల్ ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ ఉపాధ్యక్షుడు, శంకర్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకుడు మున్వర్‌చాంద్, అక్లక్ హుస్సేన్, అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి

మారేడుపల్లి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి) : కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ గొప్ప సంస్కర్త, తొలి మేయర్‌గా హైదరాబాద్ నగరానికి ఎన్నో సేవలను అందించిన మహనీయుడని శాసనమండలి డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌లు అన్నారు. సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్ సమీపంలో కొరివి కృష్ణస్వామి సేవాసమితి అధ్వర్యంలో ఆయన 132వ జయంతి వేడుకలను కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పిట్ల నాగేష్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్, చొప్పరి శంకర్ ముదిరాజ్, అందే బాబయ్య ముదిరాజ్, ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్ సామల హేమ, మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముదిరాజ్, బీజేపీ నాయకులు వంశ తిలక్, బానుక మల్లిఖార్జున్, ఇతర జిల్లాల నేతుల హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ నగరానికి విశేష సేవలు అందించిన మహానుభావుడని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ కృష్ణస్వామి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణస్వామి సేవా సమితి సభ్యులు వేణుగోపాల్, శ్రీలత, లక్ష్మణ్, ప్రేమ్ కుమార్, పిట్ల సురేష్, రమేష్, అశోక్ కుమార్, డాన్ రమేష్ ముదిరాజ్, శ్రీనివాస్ సైదులు, ఆంజనేయులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బౌద్ధనగర్‌లో

సీతాఫల్‌మండి ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద శనివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ సికింద్రాబాద్ శాఖ ఆధ్వర్యంలో కొరివి కృష్ణముదిరాజ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ, బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, సికింద్రాబాద్ ముదిరాజ్ సంఘం గౌరవ చైర్మన్ పి.సంజీవ ముదిరాజ్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణస్వామి ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హైదరాబాద్ నగర మొదటి మేయర్‌గా ఆయన సేవలందించారని వారు గుర్తు చేశారు. సామాజిక న్యాయం, పేదలకు విద్యను అందించాలనే సంకల్పంతో పాఠశాలలు, మహిళా కళాశాలలను స్థాపించారన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి ముదిరాజ్, సతీష్‌ముదిరాజ్, శ్రీను, విజయ్, హరి, గణేశ్, సురేష్, కుమారస్వామి, దీపికా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మారావునగర్‌లో

సికింద్రాబాద్, బోయిగూడలో నగర తొలి మేయర్ కృష్ణస్వామి ముదిరాజ్ 132వ జయంతి ఉత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ కృష్ణస్వామి హైదరాబాద్ నగరాభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ఆయన ఆదర్శ నాయకుడిని పేర్కొన్నారు. కార్యక్రమంలో జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జి.దివాకర్, మాజీ ఐఏఎస్ అధికారి జగన్మోహన్, ముదిరాజ్ మహాసభ నాయకులు కాసాని వీరేష్, సుధాకర్, దొడ్ల సదానంద, సురేందర్, ప్రకాష్, శారద తదితరులు పాల్గొన్నారు.



కొరివి కృష్ణస్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీగణేష్



కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ సామల హేమ తదితరులు